వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు


మ్యాన్‌హోల్‌లోని చెత్తా చెదారాన్ని తొలగిస్తున్న జలమండలి సిబ్బంది

మోతీనగర్: ఇటీవల కురుస్తున్న భారీ వర్షానికి అల్లాపూర్ డివిజన్‌లోని ప్రధాన రోడ్డులో మ్యాన్ హోల్‌లోకి చెత్తా చెదారం, ఇసుక చేరింది. వర్షపు నీరు సాఫీగా వెళ్లడానికి వీలు లేకుండా తయారైంది. దీంతో శుక్రవారం జలమండలి గాయత్రినగర్ సెక్షన్ సిబ్బంది మ్యాన్‌హోల్‌లో చెత్తా చెదారాన్ని ఎయిర్‌టెక్ మిషన్ ద్వారా తొల గించారు. పనులను కూకట్‌పల్లి జనరల్ మేనే జర్ హరి శంకర్, గార్డినల్ మేనేజర్ అనిల్‌కు మార్ పనులు పర్యవేక్షించారు.

పంచశీల స్కూల్‌లో రాఖీ వేడుకలు



మూసాపేట: మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజ, రాఖీ పండుగ నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టారు. పండుగ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ వృక్షం తొలగింపు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధి ఏఎస్‌రాజు నగర్‌లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి భారీ వృక్షం నేలకొరిగింది. స్థానికులు కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి జీహెచ్‌ఎంసీ హార్టికల్చర్ డిపార్టుమెంట్ వారికి సమాచారమిచ్చారు. క్రేన్ తెప్పించి శుక్రవారం చెట్టును తొలగించే పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్టుమెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ కాశీ, కాలనీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


దోమల నివారణ అవగాహన ర్యాలీలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ, అధికారులు

ఆల్విన్‌కాలనీ: అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి పార్టు, వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లలోని పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, పలు డిపార్టుమెంట్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఉషాముళ్లపూడి కమాన్ నుంచి సిక్కిల బస్తీ వరకు ఎల్లమ్మబండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కల ఉన్న విద్యుత్ స్తంభాలను స్థాపభ్రంశం పనులను వెంటనే చేపట్టాలన్నారు. డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుంచి హైదర్‌నగర్ మహేంద్ర షోరూం వరకు సర్వీస్ రోడ్డును పునరుద్ధరించాలన్నారు. సమావేశంలో జీహెచ్‌ఎంసీ ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ జీవన్, విద్యుత్ అధికారులు ఏడీఈ మాణిక్యాలరావు, ఏడీఈ ప్రసాద్, శ్యామ్ మనోహర్, ఏఈ భీమలింగప్ప, ఏఈ ప్రశాంత్, డీఈ వీధిలైట్లు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలి

వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించేందుకు చేపట్టిన వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, కూకట్‌పల్లి సర్కిల్ డీసీ గంగాధర్‌తో కలిసి శుక్రవారం అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటి లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలన్నారు. ఉషా ముళ్లపూడి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజలు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సహకరించాలన్నారు. చెత్తను వీధుల్లో, కాలువల్లో వేయకుండా తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరించే ఆటోవారికి మాత్రమే అందజేయాలని సూచించారు. రోగాలు ప్రబలకుండా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్ గౌడ్, ఏఎంఓహెచ్ శ్రీనివాస్, ఏసీపీ జిషాన్, యూబీడీ మేనేజర్ మనోహర్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డా. దీపాంకర్ పాల్, పీఓ రాజశేఖర్, సీఓ ముస్తఫా, ఎస్ఆర్‌పీ ఏ. సత్యనారాయణ, డీఈ రమేష్, ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, ఎంటమాలజీ ఏఈ తేజశ్రీ, సూపర్‌వైజర్ డి. నరసింహులు, యూబీడీ సూపర్ వైజర్ నాగరాణి, టీపీఎస్ మధు, విశ్వనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ విఫలం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

కూకట్‌పల్లి: మౌలిక వసతులను కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్‌లకు ఎర్రగడ్డ డివిజన్ బూత్‌స్థాయి బాధ్యతలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్‌ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ సారథ్యంలో హైదరాబాద్ నగరాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో ఓటర్లకు వివరించాలన్నారు. నేడు నిరుపేదలు బతికే పరిస్థితి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఉపాధి దెబ్బతిందన్నారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ కార్పొరేటర్‌లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, సబిహా బేగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మ్యాన్‌హోల్‌లో చెత్తా చెదారాన్ని తొలగింపజేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీల్లో వరద నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం ధరణినగర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2, ఎన్టీఆర్ నగర్, ఎల్లమ్మబండ మొదలగు కాలనీల్లో పర్యటించి జీహెచ్‌ఎంసీ సిబ్బందితో వరద నీరు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులకు, వాహనదారులకు ఇబ్బంది జరగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేస్తున్నామన్నారు. అదే విధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జీహెచ్‌ఎంసీ అధికారులు, మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన

మోతీనగర్: మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అల్లాపూర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైన సఫ్దార్‌నగర్, పద్మావతినగర్, అజీజ్‌నగర్, సర్వే నంబర్18 పరిసరాల్లో వరద నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ సబిహా బేగం ఆ ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. బాధితులతో మాట్లాడారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని హైడ్రా, మాన్‌సూన్ టీమ్‌లను ఆదేశించారు. సఫ్దార్‌నగర్ నాలాలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ బలరాం, అబ్దుల్ హమీద్, జావిదుద్దీన్, ఇస్మాయిల్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు రాజ్యాంగ విరుద్ధం



కూకట్‌పల్లి: బిహార్‌లో 64 లక్షల ఓట్ల తొలగింపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మండల కార్యదర్శి ఎం. శంకర్ మాట్లాడుతూ.. బిహార్‌లో బీజేపీ చిత్తుగా ఓడిపోతుందని భయంతో 64 లక్షల ఓట్లను తొలగించిందన్నారు. ఎన్నికల కమిషన్ బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ఆల్విన్‌కాలనీ: శ్రావణ శుక్రవారం సందర్భంగా కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కొలువుదీరిన భ్రమరాంబ మాతకు కరెన్సీ నోట్లతో వరలక్ష్మి దేవిగా ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు జరిపారు. కూకట్‌పల్లి రాణిరెడ్డి నివాసంలో వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు.


మల్లికార్జున స్వామి ఆలయంలో ..


కరెన్సీ నోట్లతో వరలక్ష్మి దేవిగా అలంకరణ


వి. రామారావు నగర్‌లో ..


కూకట్‌పల్లిలోని రాణిరెడ్డి నివాసంలో ..


వివేకానందనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462